క్లుప్తంగా

దరఖాస్తుల పరిశీలన



ఓటరు దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ అజురఫీజాన్

బాడంగి: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు దరఖాస్తులను తహసీల్దార్ అజురఫీ జాన్ శనివారం పరిశీలించారు. ఓటరు ముసాయిదా జాబితా విడుదల అనంతరం బీఎల్వో(బూత్ లెవల్ ఆఫీసర్)లు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌ల వద్ద కొత్త ఓటర్ల నమోదు చేపట్టడంతో పాటు పాత ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాలను పరిశీలించారు. జాబితాలోని ప్రతీ ఓటరు గ్రామంలో ఉన్నాడా లేదా అనే విషయం క్షుణ్ణంగా తెలుసుకున్నారు. మృతుల ఓట్లను జాబితా నుంచి తొలగించారు. కొత్తగా ఓటుహక్కు కోసం యువత సమర్పించిన దరఖాస్తులను స్వీకరించారు. వీటన్నింటినీ పరిశీలించిన తహసీల్దార్ వివరాల సేకరణ పక్కాగా చేపట్టారా లేదా అనే విషయం గమనించి, పలు సూచనలు చేశారు.

సక్రమంగా రేషన్ పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ రాజేశ్వరరావు

బొబ్బిలి: సక్రమంగా రేషన్ సరుకుల పంపిణీ చేపట్టాలని తహసీల్దార్ డోల రాజేశ్వరరావు సూచించారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశమైన ఆయన ఎండీఎం ఆపరేటర్లను సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు సకాలంలో రేషన్ అందివ్వాలని తెలిపారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఆర్.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం



అంతకాపల్లిలో ప్రచార రథం ద్వారా పథకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రాజాం సిటీ: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్న వాహనం మండలంలోని అంతకాపల్లి గ్రామం శనివారం చేరుకుంది. ఈ సందర్భంగా ఎంపీడీవో బాసూరి శంకరరావు ఎల్ఈడీ స్క్రీన్‌పై కేంద్రం అమలు చేస్తున్న పథకాల ప్రత్యక్ష ప్రసారం చేసి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కె.రాజు, ఏవో ఎం.రేణుకాసాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు



రేగిడి: గుళ్లపాడు పొలాల్లో పంటకోత ప్రయోగం చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

రేగిడి: ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులు వస్తాయని ప్రకృతి వ్యవసాయం రీజనల్ కో-ఆర్డినేటర్లు ప్రకాష్, హేమసుందర్ అన్నారు. శనివారం మండలంలోని గుళ్లపాడులో దార్లపూడి రవి ప్రకృతి వ్యవసాయ విధానాలు అనుసరిస్తూ సాగుచేస్తున్న వరిపంట పొలంలో పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఎకరాకు 35 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులంతా ప్రకృతి వ్యవసాయంపై దృష్టిసారించాలన్నారు. ఈ విధానంలో ఆరోగ్యవంతమైన పంట, అధిక దిగుబడి సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఏవో జి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల వద్ద ధాన్యం కొనుగోలు

రేగిడి: గ్రామాల్లోని ఆర్‌బీకే(రైతు భరోసా కేంద్రం)ల వద్ద ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తుందని జిల్లా టెక్నికల్ అధికారులు మహేష్, కుమార్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్లు, సివిల్ సప్లయి సిబ్బందితో శనివారం సమావేశమైన వారు ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేపట్టాలని, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ప్రభుత్వం సాధారణ రకం ధాన్యం క్వింటాకు రూ.2183, 80 కిలోల బస్తాకు రూ.1746.40, ఏ-గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2203, 80 కిలోల బస్తాకు రూ.1762.40 మద్దతుధర నిర్ణయించిందన్నారు. సమావేశంలో ఏవో జి.మురళీకృష్ణ, సివిల్ సప్లయి డీటీ సాయి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లింగవివక్షతను రూపుమాపుదాం

లింగవివక్షపై మహిళా లోకం గొంతెత్తింది. ఆడ, మగ ఇద్దరూ సమానమేనని, వివక్ష చూపి, తమ అభివృద్ధికి ఆటంకం కారాదని కోరింది. అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని, పట్టణాలు, పల్లెల్లో మహిళలు శనివారం ర్యాలీలు నిర్వహించారు. లింగవివక్ష వద్దు.. సమసమాజమే ముద్దు.. పురుషులతో సమానంగా స్త్రీలను చూడాలి, లింగవివక్ష రహిత సమాజానికి కృషి చేయాలని నినాదాలు చేశారు. అనంతరం అందరూ ఒక్కటేనని లింగవివక్షతకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్.



సంతకవిటి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలిలో మానవహారం చేపట్టిన మహిళలు



వంగర: జీకే గుమ్మడ గ్రామంలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



బాడంగిలో ప్రతిజ్ఞ చేస్తున్న మహిళలు



రాజాం: లింగవివక్షకు వ్యతిరేకంగా మహిళల ర్యాలీ



రేగిడి: మండల కేంద్రంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జరిగిన ర్యాలీలో నినాదాలు చేస్తున్న మహిళలు



రామభద్రపురం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో రమామణి, మహిళా సంఘాల సభ్యులు

సీఎం జగన్‌తోనే ప్రజలకు మేలు



రాజాం: ఆదర్శనగర్‌లో ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

- ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర ప్రజలకు మేలు అని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి) కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణంలోని ఆదర్శనగర్‌లో శనివారం పర్యటించిన ఆయన ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. అన్ని ప్రాంతాలతో పాటు వర్గాల ప్రజల అభివృద్ధి కోరే ఏకైక ముఖ్యమంత్రి సీఎం జగనేనని, వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే మళ్లీ గెలిపించి, మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. టీడీపీకి అధికారం అప్పగిస్తే రాష్ట్రం అంధకారమవుతుందని, పేదల సంక్షేమ పథకాలు కనుమరుగవుతాయన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాజాం టౌన్ కన్వీనర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వంగర: పటువర్ధనంలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ సుదర్శనరావు

వంగర: మండలంలోని పటువర్ధనం గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి, ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కె. సుదర్శనరావు, మండల విప్ టి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

- ఎంపీడీవో శంబంగి రామకృష్ణ

తెర్లాం: మండలంలో నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను విజయవంతం చేయాలని ఎంపీడీవో శంబంగి రామకృష్ణ కోరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని పాఠశాలల పీఈటీలతో సమావేశమైన ఆయన ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం పేరిట చేపడుతున్న ఆటల పోటీల నిర్వహణపై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లోని 15 ఏళ్ల వయసు పైబడిన యువతీ యువకుల్లో దాగిఉన్న క్రీడానైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా డిసెంబర్ 15 నుంచి జనవరి 26వ తేదీ వరకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాడ్మింటన్, క్రికెట్ వంటి క్రీడాంశాల్లో పోటీలకు తొలుత సచివాలయం స్థాయిలో, ఆ తర్వాత మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో గ్రామసచివాలయ వలంటీర్లు పాల్గొనకూడదన్నారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో రామకృష్ణ

బాడంగి: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల నిర్వహణపై కార్యక్రమ నిర్వాహకులతో పాటు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ వలంటీర్లకు శనివారం అవగాహన కల్పించారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ప్రతినిధి ఎస్.రవి మాట్లాడుతూ ప్రతీ సచివాలయం పరిధి నుంచి ఒక్కో క్రీడకు సంబంధించి, కనీసంగా రెండు జట్లు అవసరమన్నారు. 15 ఏళ్లు నిండిన యువతీయువకులంతా ఈ నెల 27 నుంచి డిసెంబర్ 10వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని ఎంపీడీవో ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పి.రామారావు, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు

రేగిడి:

మండలంలోని బూరాడ జంక్షన్ వద్ద ఎస్ఈబీ పోలీసులు శనివారం వాహన తనిఖీలు చేశారు. అక్రమంగా మద్యం, సారా, మాదకద్రవ్యాల తరలింపు జరగకుండా ఈ చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు.



ఆర్టీసీ బస్సులో తనిఖీలు చేస్తున్న ఎస్ఈబీ సిబ్బంది

ఆధునిక హంగులతో బస్‌స్టేషన్ నిర్మాణం

- ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: ఆధునిక హంగులతో రాజాం బస్‌స్టేషన్ నిర్మాణం రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. శనివారం బస్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన త్వరితగతిన పనులు జరుగుతుండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉన్నచోట నుంచే ఆర్టీసీ ఈడీ సి.రవికుమార్, ఈఈ కె.వెంకటరాజులతో ఫోన్‌లో మాట్లాడి, డిసెంబరు నెలాఖరు నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన రూ.1.80 కోట్ల వ్యయంతో ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా పనులు జరుగుతున్నాయని తెలిపారు.



రాజాంలో బస్‌స్టేషన్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

కార్యక్రమంలో రాజాం ఎస్టీవో కంబాల రామారావు, కాంట్రాక్టర్ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ కన్వీనర్లు పి.శ్రీనివాసరావు, ఎల్.రాజగోపాలనాయుడు, పీఏసీఎస్ చైర్మన్ వి.చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆహారపొట్లాల పంపిణీ

బొబ్బిలి: స్థానిక పట్టణంలోని ఇందిరమ్మకాలనీ, ప్రేమసమాజం, పోలవానివలస, రామభద్రపురం మండలంలోని ఆరికతోట గ్రామాల్లోని పేదలకు బొబ్బిలి మదరసా పాఠశాల ప్రిన్సిపాల్ హఫీజ్ అబుల్ కలాం ఆధ్వర్యంలో శనివారం ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. సమాజ సేవలో భాగంగా వాహనం ద్వారా ప్రతీ ప్రాంతానికి వెళ్లి, దాదాపు 300 మందికి పైగా పేదలకు ఆహారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

వస్త్రదానం

బొబ్బిలి: స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మెర్సీ వాల్ దగ్గర నిరుపేద మహిళలకు చీరలు శనివారం వితరణ చేశారు. వీఆర్వో అప్పారావు ఆయన కుమారుడు పుట్టినరోజు సందర్భంగా ఈ వస్త్రదానం చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ డి.రాజేశ్వరరావు, ఆర్ఐ కళ్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

గృహనిర్మాణాలను పూర్తి చేయాలి

బొబ్బిలి: జగనన్న కాలనీల్లోని గృహనిర్మాణాలను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు సూచించారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో హౌసింగ్, మున్సిపల్ సిబ్బందితో సమావేశమైన ఆయన మున్సిపాలిటీ పరిధిలో మంజూరైన ఇళ్లు, పూర్తయిన నిర్మాణాలు, నిర్మాణ దశలోని ఇళ్ల స్థితిగతులపై సమీక్షించారు. సకాలంలో ఇళ్లు నిర్మించిన వారికి ప్రభుత్వం ఇస్తున్న బిల్లులు, నిర్మాణ సామగ్రిపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. సమావేశంలో ఏఈ ఎ.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

రేగిడి: స్వయంశక్తి సంఘాల మహిళలకు అందించే బ్యాంకు రుణాలు, స్త్రీనిధి రుణాల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వైకేపీ ఏపీ ఎ.చిరంజీవి వీవోఏలు, వీవోలు, సంఘాల సభ్యులకు హెచ్చరించారు. స్థానిక స్త్రీనిధి కార్యాలయంలో పలు స్వయంశక్తి సంఘాల సభ్యులతో శనివారం సమావేశమైన ఆయన మాట్లాడుతున్న తీసుకున్న రుణాలు మళ్లీ బ్యాంకులకు చెల్లించేటప్పుడు సక్రమంగా చెల్లిస్తున్నారా లేదా అనే విషయం సభ్యులు గమనించాలని సూచించారు. వీవోలు కూడా ఎప్పటికప్పటి బ్యాంకు రశీదులు సభ్యులకు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం బి.గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోవాలి

రాజాం సిటీ: ప్రతిఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని ఎన్‌సీసీ 14(ఎ) బెటాలియన్ కమాండెంట్ ప్రసన్న కె.పండా అన్నారు. శనివారం ఎన్ఎస్ఎస్ డే పురస్కరించుకుని, స్థానిక జీసీఎస్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, యువతీయువకులంతా రక్తదానానికి ముందుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ డైరెక్టర్ గిరీష్, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

27, 28వ తేదీల్లో మహాధర్నా



మహాధర్నా వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నేతలు

రాజాం సిటీ: విజయవాడలో ఈ నెల 27, 28వ తేదీల్లో చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సీహెచ్ రామ్మూర్తినాయుడు శనివారం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, ఉద్యోగ, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టనున్న ఈ ధర్నాలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని కోరారు. అనంతరం ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అనిల్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వంగర: భవన నిర్మాణ కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు తమ్మినేని సూర్యనారాయణ కోరారు. మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల రెండో మహాసభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్ రూపంలో వసూళ్లు చేస్తున్న డబ్బులను భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమానికి మాత్రమే కేటాయించాలన్నారు.

అర్హతే ప్రామాణికంగా పథకాలు



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

రామభద్రపురం: అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైఎస్సార్ సీపీదేనని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముచ్చర్లవలస గ్రామంలో శనివారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి, నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజలు బాగుండాలన్న సదుద్దేశ్యంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అనేకానేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థకు దేశ వ్యాప్తంగా మంచి పేరుందన్నారు. గ్రామాల్లోని సచివాలయాలతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.20 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. అలాగే ప్రతీ ఇంటికి మేలు జరిగేలా పథకాలు రూపొందించి, అమలు చేశారన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును చూసి, ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని విమర్శలు చేస్తున్నాయని, అయితే వాటిని ప్రజలు నమ్మడం లేదన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే 2024లోనూ మళ్లీ వైఎస్సార్ సీపీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ లక్ష్మణరావు, ఎంపీపీ ప్రతినిధి ఎస్.వేణుగోపాలనాయుడు, పార్టీ మండల పార్టీ కన్వీనర్ ఎ.లక్ష్మణనాయుడు, జెడ్పీటీసీ ప్రతినిధి ఎ.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

వంగర: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని డిప్యూటీ డీఈవో పి.బ్రహ్మాజీరావు సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలోని ఎం.సీతారాంపురం ప్రాథమిక పాఠశాలను ప్రత్యేక బృందంతో కలిసి శనివారం సందర్శించిన ఆయన పాఠశాల తెరిచిన సమయం నుంచి ముగింపు సమయం వరకు పాఠశాలలో ఉండి, రికార్డులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, పనితీరు, జగనన్న గోరుముద్ద పథకం అమలు, నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం తరగతుల వారీగా విద్యార్థుల వద్దకు వెళ్లి, వివిధ ప్రశ్నల ద్వారా వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల విద్యాప్రగతిపై ఉన్నతాధికారులకు నివేదిక అందివ్వనున్నట్లు తెలిపారు. అనంతరం ఎం.సీతారాంపురం జెడ్పీ ఉన్నత పాఠశాల, వంగర కేజీబీవీని సందర్శించారు. కార్యక్రమంలో ఎంఈవో వై.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థి విద్యాసామర్థ్యాలు పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో బ్రహ్మాజీరావు

బాడంగి: మండలంలోని గొల్లాది ప్రాథమికోన్నత పాఠశాలను అధికారుల బృందం శనివారం సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, రికార్డులు, విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరిశీలించారు. చదువులో వెనకబడిన విద్యార్థుల విద్యాప్రగతిపై ప్రత్యేక దృష్టిసారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

పేదల తలరాత మార్చేందుకే కుల గణన

- మీడియాతో ఎమ్మెల్యే శంబంగి

రామభద్రపురం: అన్ని వర్గాల్లోని పేదల తలరాతలు మార్చేందుకే ప్రభుత్వం కుల గణన చేపడుతోందని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న ఈ కుల గణన నిర్ణయం చాలా గొప్పదని ప్రశంసించారు. ఇప్పటికే ఆయన అన్ని వర్గాలకు అన్ని విధాలా సమన్యాయం చేస్తున్నారని, కుల గణనతో పేదల జీవితాలకు మరింత భరోసానిచ్చే గొప్ప కార్యానికి ఆయన శ్రీకారం చుట్టారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జన గణన తప్ప కుల గణన జరగలేదని, దేశంలోనే తొలిసారిగా మనరాష్ట్రంలో ఈ కులగణన జరుగుతుండడం గొప్ప విశేషమన్నారు. ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటోందని, వీటితో ప్రతిపక్షాలకు వెన్నులో వణుకుపుడుతోందన్నారు. ఆర్థికంగా బలహీనంగా ఉన్న బీసీలతో పాటు అనేక వర్గాల ప్రజలను చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు అణగదొక్కారని విమర్శించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతనే అట్టడుగు వర్గాల ప్రజలు కూడా సగర్వంగా తలెత్తుకు తిరుగుతున్నారన్నారు. కుల గణనకు గ్రామాలకు రానున్న అధికారులకు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు

ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: ఆస్పత్రితో పాటు ఆస్పత్రి పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కంబాల జోగులు ఆదేశించారు. శనివారం స్థానిక ఏరియా ఆస్పత్రిలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఓపీ వివరాలు, ఆస్పత్రిలో జరుగుతున్న శస్త్రచికిత్సలు, అత్యవసర సేవలు, ప్రసవాలపై ఆరాతీశారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలని వైద్యులకు సూచించారు. అన్ని వార్డుల్లో నిత్యం శానిటేషన్ చేయించాలని, ఆస్పత్రిలో ఉండే రోగులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో ప్రైవేట్ వ్యక్తులు వాహనాలను పార్కింగ్ చేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం ఆస్పత్రికి కొత్తగా కావాల్సిన వస్తుసామగ్రి వివరాలు సేకరించారు. వాటి మంజూరు ఉన్నతాధికారులతో మాట్లాడతానన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, వైద్యులు హరిబాబు, ఎన్.కల్యాణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.